A.P.

01 T

# S.S.C. PUBLIC EXAMINATIONS, MARCH-2018

## PRINCIPLES OF VALUATION

FIRST LANGUAGE, TELUGU PAPER - I

## ప్రథమ భాష : తెలుగు పేపర్ - I

సాధారణ సూచనలు:

1. అసిస్టెంట్ ఎగ్జామినర్స్, తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.
2. కరెక్ట్ ఆన్సర్‌ను (✓) తోను, కానిచో (✗) తోను చూపవలెను.
3. విద్యార్థి స్థాయిని బట్టి సమాధానమునకు మార్కులు వేయవలెను.
4. సమాధానం విషయానుగుణంగా ఉంటే కనిష్టంగా సగం కంటే ఎక్కువ మార్కులనివ్వాలి.
5. 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.
6. విద్యార్థి రాసిన అంశాలలో ప్రతిపదార్థము, పద్యపూరణ-భావం, లఘురూప, వ్యాసరూప సమాధానాలలో అక్షర దోషాలకు 1/8 మార్కు చొప్పున గరిష్టంగా ఒక్కొక్క విభాగానికి 1 మార్కు చొప్పున తగ్గించాలి.
7. ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.
8. కరెక్ట్ కాని ఆన్సర్స్‌ను కొట్టివేసి మార్జిన్‌లో '0' (సున్న) లేదా (Zero) అని వ్రాయవలెను.
9. అధికముగా (Extra) వ్రాసిన సమాధానములను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వానిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి "అధికము" (Extra) అని వ్రాయవలెను.
10. అసంగతము, అప్రస్తుతము, అధికము (Extra) అయిన సమాధానము దగ్గర ఆయా పదములను వ్రాయవలెను.
11. పేజివారీ, మార్కులను కుండలీకరణ (round) చేయవలెను మార్కులు లేనిచో "NIL" అని వ్రాయవలెను.
12. పేజివారీ, ప్రశ్నవారీ మార్కుల సమానతను పరిశీలించిన తరువాతనే, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో (In words) వ్రాయవలెను.
13. ఉత్తీర్ణత (Pass)కు దగ్గరగా నున్న విద్యార్థి సమాధాన పత్రమును మరొకమారు పరిశీలించి విద్యార్థికి న్యాయము (Justice) జరుగునట్లు చూడవలెను.

.....



Scanned by CamScanner

A.P.

## పార్టు – ఎ

**I.** అవగాహన – ప్రతిస్పందన (12 మా)

**1.** ఏదేని ఒక పద్యానికి ప్రతి పదార్థము వ్రాయుము. 4 మా

1. అన్వయ క్రమాన్ని పాటించినచో 1 మా
2. పదాలు – అర్థాలు 3 మా

అ. "ఆ యేమీ ? యొక రాణి వాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వా ? యే హైందవుఁడైన నీగతి నమర్యాదన్ బ్రవర్తించునే ?
మాయాజ్ఞన్ గమనింపవో ? జయ మదోన్మాదంబునన్ రేఁగి
నీ యాయుస్సూత్రము లీవ త్రుంచుకొనెదో ? యౌద్ధత్య మోర్వన్ జుమీ

| | | |
|---|---|---|
| ఆ + ఏమీ | = | ఆ ఏమిటి |
| పుణ్య + ఆవాసమున్ | = | పుణ్యానికి నిలయమైన |
| ఒక | = | ఒక |
| రాణివాసమును | = | అంతఃపుర కాంతను (రాణిని) |
| తెచ్చినావా ? | = | బందీగా తీసుకుని వచ్చావా ? |
| ఏ హైందవుడు + ఐనన్ | = | ఏ భారతీయుడయినా |
| ఈ గతిన్ | = | ఈ విధముగా |
| అమర్యాదన్ | = | మర్యాద లేకుండా |
| ప్రవర్తించును + ఏ | = | నడుచుకుంటాడా ? |



Scanned by CamScanner

| | | |
|---|---|---|
| మా + ఆజ్ఞన్ | = | మా యొక్క ఆజ్ఞను |
| గమనింపవు + ఓ | = | పాటింపవా ? / గుర్తుంచుకోలేదా ? |
| జయ | = | విజయం పొందిన |
| మద + ఉన్మాదంబునన్ | = | గర్వం కలిగించిన మత్తుతో |
| రేగి | = | విజృంభించి |
| నీ | = | నీ యొక్క |
| ఆయుః + సూత్రములు | = | ప్రాణాలనే సూత్రములను |
| ఈవ | = | నీవే |
| త్రుంచుకొనెదు + ఓ | = | త్రెంచుకుంటావా ? |
| ఔద్ధత్యమున్ | = | గర్వాన్ని |
| ఓర్వన్ + చుమీ | = | సహించను సుమా ! |

(లేదా)

ఆ. తన చూపంబుధి మీఁదఁ జాచి శ్రవణ ద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కట కటీసీమంబులన్ బూన్చి, తోఁ
కనభోవీథికిఁబెంచి యంఘ్రులిఱియంగాఁ బెట్టి బిట్టూది, గ్ర
క్కున నక్కొండ యడంగఁద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్.

| | | |
|---|---|---|
| తన చూపు | = | తన కంటి చూపును |
| అంబుధి మీదన్ | = | సముద్రంపై |
| చాచి | = | బాగా ప్రసరింపజేసి |



Scanned by CamScanner

| | | |
|---|---|---|
| శ్రవణ ద్వంద్వంబున్ | = | చెవుల జంటను (చెవులు రెండింటిని) |
| రిక్కించి | = | నిక్కించి (నిక్క పొడిచేటట్లు చేసి) |
| వంచిన | = | కొంచెము వంచిన |
| చంచత్ + భుజముల్ | = | కదులుతున్న చేతులను |
| సముత్కట | = | మిక్కిలి విశాలమైన |
| కటీ సీమంబులన్ | = | మొలపై భాగములందు |
| పూన్చి | = | గట్టిగా ఆనించి |
| తోకన్ | = | తన తోకను |
| నభోవీథికిన్ | = | ఆకాశము వైపుకు |
| పెంచి | = | ఎత్తుగా పెంచి |
| అంఘ్రులు | = | పాదములు |
| ఇఱియంగాన్ + పెట్టి | = | బిగించి పెట్టి |
| బిట్టు + ఊది | = | గట్టిగా గాలి పీల్చి |
| గ్రక్కునన్ | = | వెంటనే |
| ఆ + కొండ | = | ఆ మహేంద్ర పర్వతమును |
| అడంగన్ | = | అణిగిపోయేటట్లు |
| త్రొక్కి | = | కాళ్ళతో తొక్కిపెట్టి |
| పయికిన్ | = | ఆకాశములోనికి |
| కుప్పించి | = | ఎగిరి |
| లంఘించుచోన్ | = | దూకేటప్పుడు |



Scanned by CamScanner

2. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి భావాన్ని రాయండి. 1 ×4 = 4 మా

పాదభంగం లేకుండా పూరిస్తే 2 మా॥
భావం సరిగ్గా రాస్తే 2 మా॥ } 4 మా

అ. తనదేశంబు స్వభాష నైజమతమున్ ........................................

........................................ దేవా ! భక్త చింతామణీ !

మ॥ తన దేశంబు స్వభాష నైజమతమున్ అస్మత్సదాచారముల్

తన దేహాత్మల నెత్తెఱంగున సదా తానట్లు ప్రేమించి, త

ద్ఘనతావాప్తికి సాధనంబులగు సత్కార్యమ్ములన్ జేయఁగా

ననువౌ బుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా ! భక్త చింతామణీ !

భావం:- భక్తుల పాలిట చింతామణియైన ఓ స్వామీ ! ఎవరైనా తన శరీరాన్ని, ఆత్మను ఎట్లా అభిమానిస్తాడో, అలాగే తన దేశాన్ని, తన భాషను, మతాన్ని, ఆచారాన్ని కూడా అభిమానించేటట్లు, వాటి ఔన్నత్యానికి సాధనాలైన మంచి పనులను చేసేటట్లు తగిన బుద్ధిని ప్రజలకు ప్రసాదించుము !

(లేదా)

ఆ. వడిగొని తేకులుప్పతిల వాలిన ........................................

........................................ నిండు వెన్నెలన్.

వడిగొని తేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పఁబు

ప్పొడి దలమెక్కి తేనియలు పొంగి తరంగలుఁగాఁజెలంగి పైఁ

బడు నెలఁదేటి దాఁటులకు ఁబందువులై నవసౌరభంబు లు

గ్గడువుగ నుల్ల సిల్లె ఘనకైరవషండము నిండువెన్నెలన్.



Scanned by CamScanner

భావం:- ఆ నిండు వెన్నెలలో కలువపూల సమూహపు రేకులు వేగంగా విచ్చుకున్నాయి. వాడిపోయిన కేసరాలు చిగురించాయి. పుప్పొడిపై తేనెలు పొంగి తరంగాల్లా విజృంభించి, తమ పైకి వస్తున్న తుమ్మెదల బృందానికి పండుగ చేశాయి. ఆ నిండు వెన్నెలలో కొత్త పరిమళాలతో పరిసరాలను కలువలు సంతోషభరితం చేశాయి.

ఇ. ఇచ్చిన గద్యభాగాన్ని చదివి అనుగుణమైన నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాసిన 4 × 1 = 4 మా

3. వేపచెట్టు పేరు వినగానే మదిలో 'చేదు' అన్న భావన మెదులుతుంది.

4. నోటి జబ్బులను పోగొట్టే లక్షణం వేపపుల్లకు కలదు.

5. దీర్ఘ వ్యాధుల్ని నయం చేసే గుణం వేపకాయకు కలదు.

6. (పై పేరా) ఇవ్వబడిన పేరా ఆధారంగా సరైన ప్రశ్న తయారుచేసిన ఒక మార్కును ఇవ్వవలెను.

II. స్వీయరచన (వ్యక్తీకరణ –సృజనాత్మకత) 18 మా.

సూచన: అన్ని ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలకు మించకుండా సమాధానాలు రాయాలి.

ఈ. ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయాలి. 4 × 2= 8 మా.

సూచన:- 7 నుండి 10 ప్రశ్నల వరకు సంబంధిత అంశములు ఏవి వ్రాసిననూ మార్కులు ఇవ్వవలెను.

| | |
|---|---|
| విషయమునకు | 1మా॥ |
| వాక్య నిర్మాణమునకు | 1మా॥ |



Scanned by CamScanner

7. స్త్రీలకు గౌరవించాలనే ఉదాత్త సందేశాన్నిచ్చిన "మాతృభావన" పాఠ్యభాగ "కవి పరిచయం" రాయండి.

గమనిక: రచయిత పేరు తప్పనిసరిగా రాయాలి.

జ. 1. కవి, కాలము : కీ.శే. గడియారం వెంకట శేషశాస్త్రిగారు, (1894–1980) ఆధునిక కాలము, కడపజిల్లా, జమ్మల మడుగు తాలూకా, "నెమళ్ళ దిన్నె" గ్రామ వాస్తవ్యులు.

2. రచనలు : మురారి, పుష్పబాణ విలాసము మొ॥నవి.

3. బిరుదు – కవితా వతంస / కవిసింహ / అవధాన పంచానన

4. ఆధునిక తెలుగు కవులలో ప్రముఖులు, శతావధాని, బానిసత్వాన్ని నిరసించారు.

8. సమాచార సాధనమైన 'లేఖ'ను గురించి వివరించండి.

జ. 1. సమాచారాన్ని చేరవేసే సాధనం లేఖ.

2. కొన్ని సందర్భాలలో ప్రత్యేక సాహితీ లక్షణాలను, విలువలను కలిగి ఉంటుంది.

3. లేఖలు ఆయాకాలాలకు సంబంధించినవే అయినా, కొన్నిసార్లు అందులోని విషయాలు అన్ని కాలాలకు వర్తిస్తాయి.

4. లేఖలు వ్యక్తిగతలేఖలు, అధికారిక లేఖలు, వ్యాపారాత్మక లేఖలు అని ప్రధానంగా మూడు విధాలుగా ఉంటాయి.

9. పరుల ధనాన్ని ఆశించి చేసే పనులుగా ధూర్జటి కవి వేటిని పేర్కొన్నాడు ?

జాతకాలు చెప్పడం, రాజులకు సేవలు చేయడం, అబద్ధాలు కల్పించడం, ధర్మాన్ని తప్పడం, చాడీలు చెప్పడం, హింసలు చేయడం, ఉన్నవీ లేనివి పలకడం, మొదలగు వాటిని ఇతరుల ధనాన్ని ఆశించి చేసే పనులుగా ధూర్జటి కవి పేర్కొన్నాడు.



Scanned by CamScanner

10. ఏయే రాజవంశాలు అమరావతిని అభివృద్ధిపరచాయో తెల్పండి.

జ. 1. అమరావతిని రాజధానిగా చేసుకొని ఆంధ్రదేశాన్ని సమగోప, గోబధ, నరన, కంవాయల వంశాలకు చెందిన రాజులు శాతవాహనుల కంటే ముందు పాలించారని శాసనాల ద్వారా తెలుస్తోంది.

2. శాతవాహనులు, ఇక్ష్వాకులు, పల్లవులు, విష్ణుకుండినులు, చాళుక్యులు అమరావతిని పాలించారు. అభివృద్ధిపథంలో నడిపించారు.

3. కోట బేతరాజు వంశస్థులు పాలించారు.

4. విజయనగర ప్రభువులు సైతం అమరావతిని పాలించారు.

5. క్రీ॥శ॥ 1798లో స్థానిక జమీందారు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు అమరావతిని అత్యంత వైభవోపేతమైన నగరంగా తీర్చిదిద్దారు.

ఉ. క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాలలో సమాధానాలు వ్రాయండి $2 \times 5 = 10$ మా

సూచన:- (11, 12 ప్రశ్నలకు) ఇచ్చిన అంశముల వంటివి ఏవి వ్రాసిననూ క్రింద పేర్కొన్న విధంగా మార్కులు ఇవ్వవలెను.

| | | |
|---|---|---|
| విషయమునకు | 3 మా॥ | 5 మా |
| వాక్య నిర్మాణక్రమమునకు | 1 మా॥ | |
| పదజాలమునకు | 1 మా॥ | |

11. "ప్రకృతి ఒడిని పాఠశాలగా చేసుకొని మానవుడు కళాభిరుచిని పెంపొందించుకున్నాడనే" కవి అభిప్రాయాలను సమర్థించండి.

జ. 1. మనిషి కళ్ళు తెరవగానే చుట్టూ ఉన్న ప్రకృతి అందాలను చూసి పరవశించాడు. ప్రకృతిని తన కనుసన్నలలో ఉంచే ప్రయత్నం చేస్తూ అందలి రంగులను, ధ్వనులను అనుకరించాడు. పూర్తిగా ప్రకృతిలో లీనమైపోయాడు.



Scanned by CamScanner

2. గుహలలో జీవించిన ఆదిమానవుడు గుర్రాలనూ, జింకలను గీస్తూ చిత్రలేఖన నైపుణ్యాన్ని పెంపొందించుకొన్నాడు.

3. ఆటవికుడుగా ఉన్నప్పుడే తన గాన మాధుర్యంతో ఎండిన మోడులను చిగురింపజేశాడు. పాటకు తగినట్లుగా కటకు రాతినేలపై కాలికి గజ్జెకట్టి గంతులు వేశాడు. స్వరాల సుకుమారపు నొక్కులతో మనస్సుకు హత్తుకొనేలా పాటలు పాడాడు.

4. ఊహ తెలిసిన నాటి నుండి ప్రకృతిని ఆరాధిస్తూ తనను తాను మైమరచి పాటలు పాడుతూ ఆనందడోలికల్లో తేలిపోయాడు.

5. ఈ విధంగా అతడు కళలను తన జీవితంలో ఒక భాగం చేసుకొన్నాడు. ప్రకృతి అతడికి తొలి గురువు. ప్రకృతి ఒడి అతడికి తొలి బడి. కనుక మానవుడు ప్రకృతి ఒడిని పాఠశాలగా చేసుకొని కళాభిరుచిని పెంపొందించుకున్నాడనే కవి అభిప్రాయాలు సంపూర్ణంగా సమర్థించదగినవని నేను భావిస్తున్నాను.

**గమనిక: ఇటువంటి అంశాలు ఏవి వ్రాసినా మార్కులు ఇవ్వవలయును.**

**(లేదా)**

**"కోపం మంచి చెడులను గ్రహించే జ్ఞానాన్ని నశింపజేస్తుంది" – భిక్ష పాఠ్యభాగం ఆధారంగా నిరూపించండి.**

జ. 1. బ్రహ్మజ్ఞానియైన వేదవ్యాసుడు తన పదివేలమంది శిష్యులతో కాశిలో కొంతకాలం నివసించాడు. ఆ సమయంలో శిష్యులతో కలిసి భిక్షాటనం చేసి జీవించేవాడు. ఒక రోజున కాశీ విశ్వనాథుడికి వ్యాసుణ్ణి పరీక్షించాలన్న సంకల్పం కలిగింది.

2. పరమేశ్వర సంకల్పం వలన పట్టపగలు మండుటెండలో భిక్షాటనం చేస్తున్న వ్యాసునికి భిక్ష లభించలేదు. "నేను ఈ రోజు ఏ పాపిష్టి వాడి ముఖం చూశానో" అని వ్యాసుడు చింతించాడు. ఆ రోజుకు ఉపవాసం ఉండి మరునాడు భిక్ష కోసం తిరుగసాగాడు. కానీ విశ్వనాథుని మాయవలన ఏ ఇల్లాలూ భిక్ష పెట్టలేదు.



Scanned by CamScanner

3. కోపంతో ఆలోచనాశక్తిని కోల్పోయిన వ్యాసుడు భిక్షపాత్రను నట్టనడివీధిలో విసిరికొట్టి ముక్కలు చేశాడు. ఈ కాశీనగరంలో నివసించే వారికి మూడు తరాలదాక ధనము, విద్య, మోక్షము లభించకుండు గాక !" అని శపించబోయాడు.

4. మహర్షులు మనోనిగ్రహం కలిగి ఉండాలి. కోపాన్ని జయించాలి. సంయమనాన్ని (ఓర్పును) వహించాలి. కానీ వ్యాసుడు అలా చేయలేకపోయాడు. వేదాలను విభజించినవాడు, అష్టాదశపురాణాలను రచించిన వాడైన వ్యాసుడు తన గొప్పతనానికి తగినట్లు ప్రవర్తించక, మితిమీరిన కోపావేశాలకు లోనయ్యాడు. పార్వతీ పరమేశ్వరుల ఆగ్రహానికి గురియైనాడు.

5. కోపాన్ని అదుపులో ఉంచుకోకపోతే ఎంతటివారికైనా తిప్పలు తప్పవనే విషయం వ్యాసుని ప్రవర్తన ద్వారా నిరూపితమైంది. "కోపం ఆలోచనాశక్తిని నశింపజేస్తుంది" అనటానికి వ్యాసుని వృత్తాంతమే నిదర్శనమని చెప్పవచ్చు.

**గమనిక: ఇలాంటి అంశాలు ఏవి వ్రాసిననూ మార్కులు ఇవ్వవలయును.**

**12. హిరణ్యకుడు అడవుల పాలు కావటానికి "లోభమే ప్రధాన కారణమని" తెల్పిన మంథరుని మాటలను సమర్థించండి.**

జ. 1. హిరణ్యకుడు లోభం కారణంగా అడవులపాలైన తన యొక్క పూర్వ వృత్తాంతాన్ని మిత్రుడైన మంథరునికి వినిపించాడు.

2. ఆ మాటలు విన్న మంథరుడు "సంపదలు శాశ్వతమైనవి కావని, యవ్వనం ప్రవాహవేగంలాంటిదని, జీవితం నీటి బుడగతో సమానమైనదని చెప్పాడు.

3. కావున బుద్ధిమంతుడు సత్వరమే (వెంటనే) ఈ నిజాన్ని గుర్తించి ధర్మకార్యాలు చక్కగా ఆచరించాలని, అలా ఆచరించని వారు పశ్చాత్తాపంతో దుఃఖమనే అగ్నిలో కాలిపోతారని చెప్పాడు.



Scanned by CamScanner

4. "నీవు కావలసిన దానికన్నా ఎక్కువగా కూడబెట్టావు. నీ లోభ బుద్ధియే నిన్నిలా అడవుల పాలు చేసింది. ఎక్కువగా కూడబెట్టాలనే కోరిక తగదు. ఇతరులకిచ్చి మనం భుజించినదే మన సొత్తు. పరులకివ్వకుండా తాను తినకుండా దాచిన సొమ్ము చనిపోయినపుడు వెంటరాదు. బ్రతకడం కోసం ఇన్ని తిప్పలు పడనవసరం లేదు. ధర్మాలన్నీ తెల్సిన నీకు నేను వివరంగా చెప్పవలసిన పని లేదు." అంటాడు.

6. ఈ అంశాలన్నీ సమర్థింపదగినవేనని నేను భావిస్తున్నాను. సంపదల స్వభావం గురించి యవ్వనం గురించి, జీవితం గురించి, ముఖ్యంగా లోభగుణం గురించి, ధర్మకార్యాలను ఆచరించవలసిన అవసరం గురించి మంథరుడు చెప్పిన మాటలు అందరూ అనుసరించదగినవని, ఆమోదించదగినవనీ నేను భావిస్తున్నాను.

**గమనిక: ఇలాంటి అంశాలు ఏవి వ్రాసిననూ మార్కులు ఇవ్వవలయును.**

**(లేదా)**

**"మహిళావరణం" పుస్తక రూపకల్పనలో రచయిత్రులు పడిన శ్రమను, పొందిన అనుభవాలను తెల్పండి.**

జ. 1. గడచిన శతాబ్దంలో సామాజికాభివృద్ధిలో, సామాజిక మార్పులలో, స్త్రీల యొక్క భాగస్వామ్యం గురించి ఆలోచించిన ఓల్గా తదితర స్త్రీవాద రచయితల ముందుకు ఎన్నో విషయాలు వచ్చాయి. గడచిన శతాబ్దంలో చాలా అంశాలలో స్త్రీల భాగస్వామ్యం అధికంగా ఉందని చరిత్ర నిర్మాతలుగా వారిది తిరుగులేని స్థానమని రచయిత్రులు భావించారు.



Scanned by CamScanner

2. ఆ విషయాన్ని సాధికారికంగా, సోదాహరణంగా నిరూపించటానికి రచయిత్రులు ఒక పుస్తకాన్ని తీసుకురావాలనుకొన్నారు. అలా "మహిళావరణం" పుస్తక రూపకల్పనకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో వారెన్నో కష్టాలనెదుర్కొన్నారు. ఒళ్ళు పులకించే అనుభవాలను పొందారు.

3. గడచిన శతాబ్దంలో స్త్రీలు చేసిన పోరాటాలు, రాణించిన రంగాలు ఎన్నో ఉన్నాయి. ఆ స్త్రీలను అందరినీ ఒకచోట చేర్చటం రచయిత్రులకెంతో ఉత్సాహాన్నిచ్చింది. ఇంతమంది స్త్రీలను ఒకేచోట చూడటం వలన, స్త్రీలు వెనుకబడిపోయారనే భావంతో ఉన్న రచయిత్రులకు కనువిప్పు కలిగింది. ఒక చైతన్య ప్రవాహంగా స్త్రీలను వాళ్ళు చూడగలిగారు.

4. ఎక్కడో ఒకచోట కొంతమంది స్త్రీలను గురించి చదవటానికి, ఒకేసారి వందమందికి పైగా స్త్రీలను, వివిధరంగాలలో వారు చేసిన కృషిని, సాధించిన విజయాలను తెలుసుకోవటానికి గల తేడాను, అనుభూతిలో గల భేదాన్ని రచయిత్రులు గ్రహించారు.

5. చరిత్రను నిర్మించడానికి ఆనాటి స్త్రీలు ఎంత మూల్యం చెల్లించారో తలచుకొంటే రచయిత్రుల గుండెలు బరువెక్కాయి. ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా, ఎంతో శ్రమకోర్చి రచయిత్రులు ఈ "మహిళావరణం" పుస్తకాన్ని రూపొందించారనటం అక్షర సత్యం.

గమనిక: ఇలాంటి విషయాలు ఏవి వ్రాసినా మార్కులు ఇవ్వవలెను.



Scanned by CamScanner

## పార్టు - బి

**III. భాషాంశాలు (పదజాలం - వ్యాకరణం)** **20 × 1/2= 10 మా.**

క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగానున్న బ్రాకెట్లలో ఆ జవాబులు సూచించే అక్షరాన్ని వ్రాయండి.

1. బి - తల్లి

2. ఎ - దానం

3. డి - భేదము, తేడా

4. ఎ - కౌముది, జ్యోత్స్న

5. ఎ - ప్రాయము

6. సి - రెక్క, 15 రోజులు

7. డి - ఈశ్వరుడు

8. బి - భవుని భార్య

9. సి - వేడు

10. బి - స్థిరము

11. సి - పితృ + ఆజ్ఞ



Scanned by CamScanner

12. బి – రుగాగమ సంధి

13. ఎ – ఉపమాన ఉత్తరపద కర్మధారయం

14. సి – సత్యమునకు దూరము

15. సి – ఉత్పలమాల

16. బి – సీసము

17. ఎ – యతి

18. సి – లాటానుప్రాస

19. బి – వృత్త్యనుప్రాస

20. ఎ – సునీత మనసు వెన్నవలే మృదువైనది.

........



Scanned by CamScanner